క్లుప్తంగా

టీకాలపై గర్భిణులకు అవగాహన


మాట్లాడుతున్న వైద్యాధికారిణి మాధవి

బుచ్చినాయుడుకండ్రిగ: స్థానిక ప్రభుత్వాసుపత్రిలో బుధవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షల కోసం వచ్చిన 128 మంది గర్భిణులకు టీకాల వాడకంపై సేవ్ ద చిల్డ్రన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వైద్యాధికారిణి మాధవి, వైద్యులు దివాకర్ అవగాహన కల్పించారు. వీరందరికీ రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం వీరికి ఉచితంగా భోజనం పెట్టడంతోపాటు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు సుబ్రమణ్యం, సంస్థ ప్రతినిధులు హేమంత్, మునెమ్మ, గీత, మునివేలు, పవిత్ర, బాలాజీ, రాజేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం


విరాళం అందజేస్తున్న కసిరెడ్డి రాఘవరెడ్డి, ఉషాదేవి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి పట్టణానికి చెందిన కసిరెడ్డి రాఘవరెడ్డి, ఉషాదేవి మంగళవారం రూ.1.60లక్షల విరాళాన్ని పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులుకు అందజేశారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం పలికారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ


మహిళలకు చీరలు అందజేస్తున్న నాయకులు

తొట్టంబేడు (శ్రీకాళహస్తి రూరల్): రంజాన్ మాసం పురస్కరించుకుని మండలంలోని జగనన్న కాలనీలో రామచంద్రాపురం వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనారిటీ నాయకులు మహిళలకు మంగళవారం చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో షేక్ మహబూబ్ బాషా, షేక్ షరీఫ్, మహిళలు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా నగదు పంపిణీ


మృతుని కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా నగదును అందజేస్తున్న వైస్ సర్పంచ్ సురేష్

వరదయ్యపాళెం: మండలంలోని రాచర్ల అరుంధతివాడలో వారం క్రితం చలపతి మృతి చెందాడు. అతడి కుటుంబం అవసరాల కోసం వైఎస్సార్ బీమా కింద రూ.10వేలను మంగళవారం స్థానిక పంచాయతీ వైస్ సర్పంచ్ సురేష్ అందజేశారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ విజయ్, వలంటీర్ అనూష పాల్గొన్నారు.

కొనసాగుతున్న శ్రీరామనవమి ఉత్సవాలు


అన్నప్రసాదం పంపిణీ చేస్తున్న ఉభయదారులు

ఏర్పేడు: మండలంలోని చెన్నంపల్లిలో శ్రీరామనవమి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. నవమి ప్రారంభం రోజు నుంచి రోజూ ఓ కుటుంబం గ్రామంలోని రాములవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. అందులో భాగంగా సోమవారం రాత్రి తిరుమలరెడ్డి వారి కుటుంబం కలసి శ్రీరామనవమి ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పిల్లలు పెద్దలు పాల్గొని భక్తిపాటలు పాడుతో చెక్కభజన చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్తులకు ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులంతా భక్తిశ్రద్ధంతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సర్పంచ్ తిరుమల లక్ష్మి, మాజీ సర్పంచ్‌లు తిరుమల విజయభాస్కర్‌రెడ్డి, అర్జున్‌రెడ్డి, రమేష్, మాధవ రెడ్డి, మణి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

14న గాంధీ, అంబేడ్కర్ విగ్రహాల ఆవిష్కరణ

తొట్టంబేడు (శ్రీకాళహస్తి రూరల్): మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఈ నెల 14న శుక్రవారం ఉదయం 9గంటలకు భారత రాజ్యాంగ సృష్టికర్త, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, స్వాతంత్ర్య సమరయోధులు మహాత్మాగాంధీ విగ్రహాలను ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆవిష్కరిస్తున్నట్లు ఎంపీడీఓ తరుణాక్షిరెడ్డి తెలిపారు.

బీసీలకు సామాజిక న్యాయం


పూలే చిత్రపటం ముందు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

- పూలే జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో బీసీలకు సామాజిక న్యాయం అందుతోందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సోమవారం జ్యోతీరావ్‌పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఎమ్మెల్యే మాట్లాడారు. జ్యోతీరావ్ పూలే సమ సమాజ స్థాపనకు ఎంతో కృషి చేశారని స్మరించారు. మహిళల విద్యకు శ్రీకారం చుట్టారన్నారు. ఆయనను స్ఫూర్తి తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు పగడాల రాజు, సునీతాసింగ్, హరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

- పురపాలక సంఘ కార్యాలయంలో పూలే జయంతి వేడుకలను శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్, స్నేహ భారత్ ఫౌండేషన్ నిర్వహించాయి. కమిషనర్ బాలాజీనాయక్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో మల్లెంబాకం మునికృష్ణారెడ్డి, శంకర్, పురపాలక సంఘ ఉద్యోగులు పాల్గొన్నారు. అలాగే, ఏపీబీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఈశ్వరరెడ్డి, మునెయ్య, రవియాదవ్, రాజాగౌడ్, హరిబాబు, రాధయ్య, భారతి, రామచంద్ర, సుబ్రహ్మణ్యం, వెంకటేష్, గురవారెడ్డి, వరయ్య, జీవా తదితరులు పాల్గొన్నారు.


పూలే చిత్రపటం ముందు నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ బాలాజీనాయక్ తదితరులు

- పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన పూలే జయంతి వేడుకల్లో ప్రిన్సిపల్ బి.రాజశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని పలు స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థలు, ప్రజాసంఘాలు, పలు పార్టీల ఆధ్వర్యంలో కూడా పూలే జయంతి వేడుకలను నిర్వహించారు.

రేణిగుంటలో..

రేణిగుంట: సామాజిక విప్లవ సారథి జ్యోతీరావ్ పూలే 196వ జయంతిని మంగళవారం స్థానిక బాలికోన్నత పాఠశాల, బీసీ హాస్టల్‌లో ఘనంగా నిర్వహించారు. సీపీఎం నాయకులు వెంకటరమణ, ఈశ్వరి విద్యార్థులతో కలసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. హాస్టల్ వార్డెన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అలాగే మండలంలోని దిగుల మల్లవరంలో ఆకాంక్ష సంస్థ ప్రధాన కార్యదర్శి మర్థాల రవిబాబు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన సేవలను కీర్తించారు.


రేణిగుంట బాలికోన్నత పాఠశాలలో..

మహిళల సంక్షేమమే ధ్యేయం

- గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి


సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరిస్తున్న ఎమ్మెల్యే

తొట్టంబేడు (శ్రీకాళహస్తి రూరల్): మహిళల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని, శ్రీ కాళహస్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్టు శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని రాంబట్లపల్లె, దళితవాడ, గొట్టిపూడి, కుమ్మరమిట్ట, గొట్టిపూడి దళి తవాడ గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల ఫలాలు అందుతున్నాయా, లేదా అని ఆరా తీశారు. ఆయా గ్రామాల్లో ప్రజలు వివిధ పథకాల పరంగా పొందిన లబ్ధిని బుక్‌లెట్‌తో వివరించారు. తమ కుటుంబం ప్రజాసేవకు అంకితమైందని, సమస్యలేవైనా ఉంటే పట్టణంలోని పా ర్టీ కార్యాలయంలో నివేదించవచ్చని సూచించారు.

ఎమ్మెల్యే దృష్టికి సమస్యలు

గ్రామంలో ప్రధానంగా ఎమ్మెల్యే దృష్టికి మురుగునీటి సమస్య, కొందరికి రద్దైన పింఛన్ల గురించి నివేదించారు. దీనిపై స్పందించిన ఆయన సంబంధిత అధికారులు ఆయా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఉన్నం వాసుదేవనాయుడు, కోవి చంద్రయ్య నాయుడు, మహాదేవరెడ్డి, తిరుపతి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కాపిరెడ్డి ఢిల్లీ బాబురెడ్డి, జెడ్పీటీసీ అర్చనాదేవి, మునిరత్నం, తహశీల్దార్ సుధీర్‌రెడ్డి, ఎంపీడీఓ తరుణాక్షిరెడ్డి, సర్పంచ్ వెంకటేష్, నాయకులు మణి,బాబు, సుధాకర్, ఎంపీటీసీ గురుమూర్తి, ఎస్‌ఐ రాఘవేంద్ర, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు గడప గడపకు..

ఏర్పేడు: మండలంలోని పాగాలి పంచాయతీలో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి నిర్వహిస్తారని మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, ఎంపీడీఓ గిడ్డయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అంత్యక్రియలకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం

శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని కాపుగున్నేరి గ్రామంలో శివశంకర్ మంగళవారం ఆకస్మికంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి మృతుని కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం రూ.10 వేలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చిట్టివేలు జయగోపాల్ పాల్గొన్నారు.

రాష్ట్ర కమిటీ సలహాదారుగా సుబ్రమణ్యం



ఏర్పేడు: జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సలహాదారుగా మండలంలోని పాపానాయుడుపేటకు చెందిన మాజీ సర్పంచ్ తంబా సుబ్రమణ్యంను నియమించినట్లు ఆ సంస్థ అధ్యక్షుడు సుంకర చిన్నరెడ్డిబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన నియామకంపై పలువురు చేనేత సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

తహసీల్దారుగా సుబ్రమణ్యం

బుచ్చినాయుడుకండ్రిగ: తహసీల్దారుగా టీవీ సుబ్రమణ్యంను నియమిస్తూ మంగళవారం కలెక్టరేట్ నుంచి ఉత్తర్వులు అందాయి. ఇక్కడ పనిచేస్తున్న చంద్రశేఖర్‌నాయుడు డిప్యూటీ కలెక్టరుగా ఉద్యోగోన్నతిపై చిత్తూరుకు వెళ్లారు. ఆయన స్థానంలో సుబ్రమణ్యం నియమితులయ్యారు.

పేడ దిబ్బలను తొలగించాలని నోటీసులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కారణి గ్రామ పంచాయతీలోని ఇళ్ల మధ్యలో ఉన్న పేడ దిబ్బలను తొలగించాలని మంగళవారం గ్రామ కార్యదర్శి ఇందిరమ్మ యాజమానులకు నోటీసులను అందజేశారు. వీటిమూలాన పారిశుధ్యం సమస్యలు తలెత్తడమే కాకుండా దోమల మోత పెరిగి జ్వరాల బారిన పడుతున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. దిబ్బలను ఇళ్లకు దూరంలో వేసుకోవాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మునెమ్మ, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

బండారుపల్లెలో ‘పొలంబడి’

ఏర్పేడు: పంటల సాగులో సమగ్ర యాజమాన్యం, సస్య రక్షణతో రైతులు ఆశించినస్థాయిలో ఆదాయం పొందవచ్చని జిల్లా వనరుల క్షేత్రం సహాయ వ్యవసాయ సంచాలకుడు ఎస్.మణి అన్నారు. మంగళవారం మండలంలోని బండారుపల్లెలో యాజమాన్య పద్ధతులపై అవగాహన, పొలంబడి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వరి, మిరప, వేరుశనగ పంటల సాగులో వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు పాటిస్తే మంచి దిగుబడి పొందవచ్చన్నారు. ఈ పంటలలో లద్దె పురుగు నివారణకు పొలం గట్లపై సామూహిక మంటలు వేయాలని, అలాగే బెల్లం, తవుడు, క్లోరిఫైరిపాస్‌తో ఉండలు చేసి పొలంలో పెడితే అవి తిని లద్దెపురుగులు నశిస్తాయన్నారు. కార్యక్రమంలో జిల్లా వనరుల క్షేత్రం వ్యవసాయ సహాయ అధికారి మహేష్, రైతులు పాల్గొన్నారు.


వేరుశనగ పంటలో పొలంబడి నిర్వహిస్తున్న మణి

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం


ఆదర్శ పాఠశాల ప్రహరీగోడ, అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

- గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

సత్యవేడు: ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. మంగళవారం సత్యవేడులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. తొలుత మండల పరిషత్ ఆదర్శ పాఠశాలలలో ఎంజీఎన్‌ఆర్‌జీఎస్ నిధులు రూ.14.75 లక్షలతో అభివృద్ధి పనులను ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. నాడు–నేడులో రూ. 20లక్షలు నిధులు మంజూరు కావడంతో పాఠశాలలో మరుగుదొడ్లు, బల్లలు, ఫ్యాన్లు, విద్యుత్ ఆధునీకరణ పనులను పరిశీలించారు. ఇక్కడ ఏర్పాటు చేసి సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. సత్యవేడు 1వ సచివాలయ పరిధిలోని రాజీవ్ నగర్, విడోస్ కాలనీ, బీసీ కాలనీ, ఎస్టీ కాలనీ, ఎన్టీఆర్ నగర్ పరిధిలో 717 మంది లబ్ధిదారులకు రూ. 8 .2కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించి లబ్ధిదారులకు కరపత్రాలు అందజేశారు. ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలను అందించడమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. ఒక్క అవకాశం ఇవ్వండంటూ టీడీపీ నాయకులు మీవద్దకు వస్తే నమ్మరాదని సూచించారు.

సిమెంటు రోడ్లు వేయరూ!

విడోస్ కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యేను స్థానిక మహిళలు కాలనీ పరిధిలో సిమెంటు రోడ్లు వేయించాలని కోరారు. రూ. 35 లక్షల నిధులతో సీసీ రోడ్లు వేయిస్తామని, తాగునీటి ఇబ్బందుల లేకుండా రూ. 40 లక్షలతో నీటి ట్యాంకు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.


సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే, పార్టీ నాయకులు

గర్భవతులకు సీమంతం

అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని రమ్య, కౌసల్య, లాస్య, లక్ష్మీప్రియ, నాగలక్ష్మి, అఫ్రూజా, మీనాలకు ఎమ్మెల్యే, ఎంపీపీ వి. ప్రతిమ, జెడ్పీటీసీ పి.విజయలక్ష్మి, సీడీపీఓ దేవకుమారి కలసి సీమంతాలు చేశారు. పిండివంటకాలు పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కే.సుశీల్‌కుమార్ రెడ్డి, మాస్టర్ స్కూల్ చైర్మన్ కే.చంద్రశేఖర్ రెడ్డి, సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆనందరెడ్డి, వ్యవసాయ సలహాకమిటీ చైర్మన్ శ్యాంప్రసాద్ రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటరత్నం, ఎంపీటీసీలు పి.ఇంద్రాణి, ఆర్ షీలా, పలువురు పార్టీ నాయకులు తహసీల్దార్ టివి. సుబ్రమణ్యం, సీఐ ఎన్. శివకుమార్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు గడప గడపకు..

నారాయణవనం: మండలంలోని ఎరికంబట్టు సచివాలయ పరిధిలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ గుణశేఖర్ తెలిపారు. తొలుత ఉదయం 9 గంటలకు ఎరికంబట్టు సచివాలయ, ఆర్బీకే నూతన భవనాలను ఎమ్మెల్యే ప్రారంభిస్తారని తెలియజేశారు.

నేతన్నలకు 90 శాతం సబ్సిడీతో రుణాలు

నారాయణవనం: సాంప్రదాయ చేనేత వృత్తిని ప్రోత్సహిస్తూ, మగ్గాల ఆధునీకరణ, సాంకేతిక పరిజ్ఞానం జోడింపుతో ఉత్పత్తుల నాణ్యత పెంచుకోవడానికి కేంద్ర ప్రభుత్వ పథకంతో 90 శాతం సబ్సిడీ రుణాలు ఇస్తున్నట్టు డీఆర్‌డీఏ పీడీ జ్యోతి అన్నారు. మంగళవారం సాయంత్రం సారకాయలస్వామి ఆలయ ప్రాంగణంలో చేనేత కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ, కార్మికుల స్థాయి నుంచి సొంత పెట్టుబడులతో వస్త్ర ఉత్పత్తిదారులుగా ఎదగడానికి కేంద్ర ప్రభుత్వం స్ఫూర్తి పేరిట సబ్సిడీ రుణాలను ఇస్తోందన్నారు. నేత కార్మికులు సంఘంగా ఏర్పాటైతే బ్యాంకుల నుంచి రుణాలను మంజూరు చేయిస్తామని అన్నారు. మగ్గాలను ఆధునీకరించి, సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త డిజైన్లతో నాణ్యమైన వస్త్రాలను తయారు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. 90 శాతం సబ్సిడీని కేంద్రం భరిస్తే, కేవలం 10 శాతం రుణాన్ని లబ్ధిదారులు నెలవారీ కంతులతో బ్యాంకులకు చెల్లిస్తే సరిపోతుందన్నారు. మండలంలోని చేనేత కార్మికులు డ్వాక్రా సంఘాల తరహాలో సంఘాలను ఏర్పాటు చేయించాలని మండల వెలుగు అధికారికి, సీసీలను ఆదేశించారు. స్ఫూర్తి పథకం తీరుతెన్నులను సెర్ప్ అధికారి విజయకుమార్ వివరించారు. సమావేశంలో ఏసీ విజయ, ఏపీఎంలు మమత, సుబ్బారెడ్డి, ఆదినారాయణ, సీసీలు, టౌన్ సంఘమిత్రలు, స్థానిక ప్రజాప్రతినిధులు గురుస్వామి, మోహన్, సుబ్రమణ్యం, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ జ్యోతి

బాధ్యతలు స్వీకరించిన నూతన కార్యవర్గం

తిరుపతి లీగల్: తిరుపతి న్యాయవాదుల అసోసియేషన్‌కు కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి న్యాయవాదుల అసోసియేషన్ హాల్‌లో మంగళవారం సర్వసభ్య సమావేశం జరిగింది. గత ఏడాదికి సంబంధించిన జమా ఖర్చులను మాజీ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు దినకర్, మాజీ ప్రధాన కార్యదర్శి హరనాథనాయుడు చదివి వినిపించారు. రూ.7.7లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి నూతన అసోసియేషన్ కార్యవర్గ సభ్యులకు అందజేశారు. సీనియర్ న్యాయవాదులు రామనాథం, రాజగోపాల్, ఎంఎస్ మణి, కె.అజయ్‌కుమార్, వేణుగోపాల్, లక్ష్మీరెడ్డి తదితరులు ప్రసంగించారు. నూతన కార్యవర్గ అధ్యక్షుడు వెంకటకుమార్, ఉపాధ్యక్షుడు గోపిచంద్, ప్రధాన కార్యదర్శి మురళి, సంయుక్త కార్యదర్శి మధుసూదన్‌రావు, మహిళా సభ్యురాలు మల్లీశ్వరి, కోశాధికారి చంద్రమోహన్, గ్రంథాలయ కార్యదర్శి షణ్ముగం, ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

నమ్మకానికి నిదర్శనం సీఎం జగన్

సత్యవేడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నమ్మకానికి నిదర్శనమని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. మంగళవారం స్థానిక బీసీ కాలనీలో ‘మా నమ్మకం నువ్వే జగనన్న’ కార్యక్రమాన్ని గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో కలసి ఆయన నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సక్రమంగా అందుతున్నాయా?లేదా అని అడిగి తెలుసుకున్నారు. గత టీడీపీ, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనలో తేడాను ప్రజలకు వివరించారు. ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాలు–సంక్షేమ పథకాలు అమలు చేసి పార్టీలకు అతీతంగా అర్హులందరికీ అందిస్తున్నారని, మళ్లీ సంక్షేమ పథకాలు సక్రమంగా పొందాలంటే మరోసారి సీఎంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరారు. చంద్రబాబును నమ్మి మోసపోరాదని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ బొప్పన సోమశేఖర్, ఎంపీపీ, జెడ్పీటీసీ, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కే.సుశీల్‌కుమార్ రెడ్డి, సచివాలయ కార్యదర్శి మునిరవికుమార్ పాల్గొన్నారు.

ఇంటింటా ‘జగనన్నే మా భవిష్యత్తు’

శ్రీకాళహస్తి: పట్టణంలోని 34వ వార్డు బీపీ అగ్రహారంలో మంగళవారం ‘జగనన్నే మా భవిష్యత్తు’ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్‌ఆర్‌సీపీ పట్టణ బీసీ సంఘం అధ్యక్షుడు, వార్డు ఇన్‌చార్జ్, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా పొందిన లబ్ధిని వివరించారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి గల తేడాను ప్రజలకు తెలియజేశారు. ఇంటి యజమాని అనుమతితో ఇళ్లకు, ఇళ్లలోని వ్యక్తుల సెల్ ఫోన్లకు జగనన్న స్టిక్కర్లను అంటించారు. అలాగే వారి మొబైల్ నుంచి 8296082960 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ ఆర్కాట్ శంకర్, సచివాలయ కన్వీనర్లు నరేందర్ రెడ్డి, కవితారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రత్నంరెడ్డి, గృహసారథులు బాబు, మునిరామయ్య, మోహన్, వలంటీర్లు శివ, జ్ఞాన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


శ్రీకాళహస్తి : జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో నాయకులు

బుచ్చినాయుడుకండ్రిగలో..

బుచ్చినాయుడుకండ్రిగ: మండల వ్యాప్తంగా జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని మండల జేసీఎస్ కన్వీనర్ జయచంద్రనాయుడు తెలిపారు. మంగళవారం కాటూరు గ్రామ సచివాలయ పరిధిలోని గ్రామాల్లో నిర్వహిస్తున్న జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని గృహసారథులు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లతో కలిసి నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు జొన్నలగోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బాబురెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రవి, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ గురవయ్య, నాయకులు ఆశోక్, మురళి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి మండలంలో..

శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని ఎంపేడు గ్రామంలో మంగళవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ నాగోలు శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, వైఎస్సార్ సీపీ పారదర్శక పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. అలాగే, బీవీపురం సచివాలయ కన్వీనర్ ఈగల హరిబాబురాయల్, ఏనుగారి నాగభూషణ్‌యాదవ్, కుంటిపూడి గ్రామంలో సచివాలయ కన్వీనర్ వంటరి కిరణ్, నారాయణపురం సచివాయం పరిధిలో కన్వీనర్లు గోపిగాడ్, మునికృష్ణయ్య, రాఘవరెడ్డి, బొక్కసంపాలెంలో గోవిందరెడ్డి, కప్పా సుబ్రమణ్యం, రామాపురంలో సర్పంచ్, సచివాలయ కన్వీనర్ పుట్టంరెడ్డి బాలిరెడ్డి, ఊరందూరులో కన్వీనర్లు రంగయ్య, చంద్రారెడ్డి, ఎగువవీధిలో కోటీశ్వరరెడ్డి, నారాయణ, చల్లపాలెంలో మునిరాజ, కాపుగున్నేరిలో మధుమోహన్‌రెడ్డి, అంకయ్య మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

కుక్కలగుంటలో..

ఏర్పేడు: మండలంలోని కుక్కలగుంటలో మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, పాతవీరాపురంలో పార్టీ మండల అధ్యక్షుడు గురవారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఆయా సర్పంచులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లు అంటించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచులు కృష్ణయ్య, మంజుల, జెడ్పీటీసీ తిరుమలయ్య, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు మధుయాదవ్, మునిరత్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం పదికాలాలు కొనసాగాలి..

వరదయ్యపాళెం: గతంలో ఎన్నడూ లేనివిధంగా జగన్ ప్రభుత్వ పాలనలో తెల్లవారుజామునే పింఛన్ అందుకుంటున్నామని మండలంలోని చిన్న పాండూరు పంచాయతీ పాదిరికుప్పం అరుంధతి వాడకు చెందిన వృద్ధుడు బోడయ్య ఆనందం వ్యక్తం చేశాడు. మంగళవారం అరుంధతివాడలో మండల జేసీఎస్ కన్వీనర్ చిన్నా, స్థానిక సచివాలయ కన్వీనర్ కొమిరి మాధవయ్య, సర్పంచ్ శ్యామల, ఉపసర్పంచ్ మహేంద్ర, పార్టీ సీనియర్ నాయకులు సుబ్రమణ్యం, సోషల్ మీడియా నియోజకవర్గ కో–కన్వీనర్ శోభన్ యాదవ్, ఇతర పార్టీ శ్రేణులు కలసి ఇంటింటికీ వెళ్లి మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లను ఇంటి యజమానుల అనుమతితో అతికించారు. వైఎస్సార్ సీపీ పాలనపై బోడయ్య హర్షం వ్యక్తం చేశాడు. ప్రధానంగా తాను గతంలో పింఛన్, రేషన్ బియ్యం కోసం 2కి.మీల దూరంలోని పెద్ద పాండూరుకు వెళ్లి అవస్థలు పడేవాడిని, ప్రస్తుతం ఒకటో తేదీ తెల్లవారుజామునే పింఛన్ ఇంటి కాడే అందుకోవడంతో పాటు నెలనెలా ఇంటి వద్దనే రేషన్ బండి ద్వారా బియ్యం అందుకుంటున్నామని, ఇలాంటి ప్రభుత్వం పది కాలాల పాటు కొనసాగాలని ఆశీర్వదించాడు.


బుచ్చినాయుడుకండ్రిగ : కాటూరులో..


శ్రీకాళహస్తి రూరల్ : ఎంపేడులో..


రేణిగుంట : కుక్కలగుంటలో..


వరదయ్యపాళెం : పాదిరికుప్పం అరుంధతివాడలో..